మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొతవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :111 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 17-09-2024 పేజీలు :4 వెల : 2రూ

## రాజీవ్ విగ్రహాన్ని ఎవరు తొలగిస్తారో చూస్తాం..

నమస్తే హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం పంతం నెగ్గించుకుంది.. సెక్రటేరియట్ ముందు దివంగత మాజీ ప్రధాని విగ్రహాన్ని ఆవిష్కరించింది. అనేక వివాదాలు, విపక్షపార్టీ ఆక్షేపణల నడుమ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ భారీ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందరర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తాము ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఎవరు తొలగిస్తారో చూస్తామన్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెడతామన్నారు. సొంత విగ్రహం పెట్టుకుందామనే ఇక్కడ స్థలం ఖాళీగా ఉంచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ కోసం %దీ=ా% నేతలు చేసిన త్యాగాలు ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే కేసీఆర్ కుటుంబం ఒక్కరు కూడా హాజరు కాలేదన్నారు. కొంతమంది మిడతల దండును ప్రజల మీదకు ఉసి గొల్పుతున్నారని.. కాంగ్రెస్ కార్యకర్తలు తరిమికొట్టాలంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఐదేళ్లు మహిళకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వని వారికి






మహిళా అభివృద్ధి గురించి ఏం తెలుస్తోందన్నారు. రాజీవ్ గాంధీ తెచ్చిన కంప్యూటర్ పరిజ్ఞానంతోనే కేటీఆర్ అమెరికా వెళ్లి జాబ్ చేశారని.. ఐటి మంత్రి అయ్యారంటూ పేర్కొన్నారు. త్యాగాలు అంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ కుటుంబానిదేనన్నారు. తెలంగాణ ఇచ్చింది మేము.. తెలంగాణ తెచ్చింది మేము.. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టేది మేము.. అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందని.. అయితే.. కొందరు వారసత్వ రాజకీయాలపై మాట్లాడుతున్నారని.. %దీ=ా% నేతలు చేసిన త్యాగాలు ఏంటో చెప్పాలన్నారు.

**బీఆర్ఎస్ ఆగ్రహం..**

ఇదిలాఉంటే.. సెక్రటేరియట్ ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ ఫైర్ అయింది.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ తల్లి ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఏంటని ప్రశ్నించారు మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి. ఇదే స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలనుకున్నామన్నారు. రాజీవ్ విగ్రహం తొలగింపుపై ప్రజల అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీ అప్పటినుంచే.. రేవంత్ సర్కార్ సంచలన ప్రకటన





నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై రేవంత్ రెడ్డి సర్కార్ కీలక ప్రకటన చేసింది.. ప్రజా పరిపాలన మార్క్‌తో మార్పునకు శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం.. అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డు, స్మార్ట్ హెల్త్ కార్డు జారీ చేస్తామని ప్రకటించింది. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో నాల్గోసారి సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ సోమవారం పలు కీలక అంశాలను ప్రకటించింది. అక్టోబర్‌లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. వీలైనంత త్వరగా కార్డులను జారీ చేయడం సహా జనవరి నుంచి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనతో తెలంగాణలో ఇది మరో విప్లవమాత్మకమైన మార్పు మార్క్ అంటూ పేర్కొన్నారు..గత ప్రభుత్వంలో కేవలం 49వేల 476 రేషన్లు కార్డులు మాత్రమే ఇచ్చారన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అదీ కూడా ఉప ఎన్నికలు జరిగిన నియోజవర్గాల్లో మాత్రమే జారీ చేశారన్నారు. అర్హులైన వాళ్లందరికి స్మార్ట్ రేషన్ కార్డులు, స్మార్ట్ హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఏ ప్రాతిపదికన ఇస్తున్నారో అధ్యయనం చేశామన్నారు మంత్రి ఉత్తమ్. విధివిధానాల రూపకల్పనలో సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా అన్ని పార్టీలకు లేఖ రాశామన్నారు. కొందరి నుంచి సూచనలు వచ్చాయన్నారు. రాజకీయాలకు అతీతంగా సూచనలు , సలహాలను తప్పక స్వీకరిస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. ఈ 19లోగా ప్రజాప్రతినిధులు తమ సలహాలు సూచనలు ఇవ్వొచ్చన్నారు. 21న మరోసారి సమావేశమై ఈ నెలఖారుకల్లా విధి విధానాలను ఖరారు చేస్తామన్నారు పేద, మధ్యతరగతి వర్గాల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డ్, స్మార్ట్ హెల్త్ కార్డ్ అందుంతని భరోసానిచ్చారు. అందరి సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకొని ఈ నెలఖారు కల్లా కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇవ్వనుంది. విధివిధానాలను ఖరారు చేశాక కొత్త రేషన్, హెల్త్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆదిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది అధికార యంత్రం..

## కెనడాలోని సరస్సులో ఈతకు వెళ్లి హైదరాబాద్ యువకుడు మృతి



నమస్తే హైదరాబాద్ : కెనడాలో హైదరాబాద్ వాసి మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది.. ఇటీవలే కెనడాలో మాస్టర్స్ పూర్తి చేసిన హైదరాబాద్ వ్యక్తి సెప్టెంబర్ 15 ఆదివారం తన సోదరుడి పుట్టినరోజు జరుపుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు టొరంటో సరస్సులో మునిగిపోయాడు. మృతుడు రంగారెడ్డి జిల్లా మీర్‌పేటకు చెందిన ప్రణీత్‌గా గుర్తించారు. అతను కెనడియన్ విశ్వవిద్యాలయంలో తన డిగ్రీని పూర్తి చేశాడు. స్నేహితులతో ఉంటూ ఉద్యోగం కోసం చూస్తున్నాడు. హైదరాబాద్ మీర్‌పేటకు చెందిన ప్రణీత్.. తన అన్న పుట్టిన రోజు సందర్భంగా స్నేహితులతో కలిసి టోరంటోలోని లేక్ క్లియర్‌కు స్విమ్మింగ్ చేసేందుకు వెళ్లారు. ఈత కొడుతూ ప్రమాదవశాత్తూ నీట మునిగి ప్రణీత్ చనిపోయాడు. మృతుడి తల్లిదండ్రులకు స్నేహితులు సమాచారం అందించారు. స్థానిక అధికారులు అప్రమత్తమై ప్రణీత్ మృతదేహాన్ని వెలికితీసేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. టొరంటో పోలీసులు ఘటనకు సంబంధించిన పరిస్థితులపై దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ తల్లిని అవమానిస్తారా?.. ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, సెప్టెంబర్ 16: తెలంగాణ రాజకీయాల్లో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు పెను దుమారం రేపుతోంది. సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈరోజు (సోమవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరుగనుంది. అయితే రాజీవ్ విగ్రహావిష్కరణను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని గతంలోనే నిర్ణయించామని.. ఇప్పుడెలా రాజీవ్ విగ్రహాన్ని పెడతారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. రాజీవ్ విగ్రహ ఆవిష్కరణపై ట్విట్టర్ వేదికగా కేటీఆర్ మండిపడ్డారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి మెగాస్టార్ చిరంజీవి..



నమస్తే హైదరాబాద్ : సీఎం రేవంత్ ఇంటికి వెళ్లి సీఎం ను కలిశారు మెగాస్టార్ చిరంజీవి .. ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టకా మొదటి సారి ఇరువురు కలుసుకున్నారు. ఇటీవల వచ్చిన వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రముఖుల నుంటి పెద్ద మొత్తంలో విరాళాలు వస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది సెలబ్రెటీలు , ఆయా సంస్థలు విరాళాలు అందజేయగా ఈరోజు సీఎం రేవంత్ రెడ్డికి తాను ప్రకటించిన విరాళం అందజేశారు మెగాస్టార్ చిరంజీవి. వరద బాధితుల కోసం రూ.50 లక్షలు విరాళంగా అందించారు చిరంజీవి. అలాగే రామ్ చరణ్ కూడా అదనంగా మరో రూ.50 లక్షలు సీఎం సహాయనిధికి అందజేశారు. ఈ రెండు చెక్కులను చిరంజీవి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీఎం నివాసంలో అందజేశారు. అమర్ రాజా గ్రూప్ తరపున మాజీ మంత్రి గల్లా అరుణకుమారి రూ. కోటి విరాళాన్ని సీఎం సహాయనిధికి అందజేయాగా.. సినీ నటుడు అలీ రూ.3 లక్షలు, విశ్వక్ సేన్ రూ.10 లక్షల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందజేశారు. జూబిలీ హిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి చెక్కులను స్వయంగా అందజేశారు.

## ఖైరతాబాద్ గణేశుడికి భారీగా విరాళాలు..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ : ఖైరతాబాద్ మహాగణపతి హుండీలో విరాళాల వర్షం కురిసింది. ఎన్నడూ లేనంత స్థాయిలో భారీగా హుండీ ఆదాయం వచ్చి చేరింది. కేవలం హుండీ కానుకల ద్వారానే 70 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. ఇక మహా గణపతికి సంబంధించిన హోర్డింగ్లు, ప్రకటనల ద్వారా మరో రూ.40 లక్షలు ఆదాయం సమకూరినట్లు చెప్పారు. దీనికితోడు ఆన్‌లైన్ ద్వారా విరాళాల సేకరణ జరిగింది. అంటే.. ఈసారి ఖైరతాబాద్ మహా గణపతికి రూ.కోటికిపైనే ఆదాయం వచ్చిందనమాట. హుండీ లెక్కింపును తొలిసారిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరపడం విశేషం.

**నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి...**

ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి సిద్ధమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం మహాగణపతి గంగమ్మ ఒడికి చేరనున్నారు. నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా సోమవారం ఉదయం ఖైరతాబాద్ గణనాథుడి వద్ద కర్రల తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. ఇవాళ దర్శనానికి భక్తులకు అనుమతి నిరాకరించారు. నాలుగు వైపులా బారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద గణేష్ నిమజ్జన కార్యక్రమం కొనసాగుతోంది.

2లో

## ఖైరతాబాద్ గణేశుడికి భారీగా విరాళాలు..

హుస్సేన్ సాగర్ చుట్టూ భారీగా క్రేన్లు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, జలవిహార్, బేబీ వాటర్ పాండ్ వద్ద క్రేన్లు ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్ చుట్టూ మొత్తంగా 31 క్రేన్లు ఏర్పాటు అయ్యాయి. క్రేన్ నంబర్ 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరుగనుంది.

## హమారా హిందుస్థాన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హోమం



కాజీపేట సెప్టెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్ ) కాజీపేట్ హమారా హిందుస్థాన్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో హోమం నిర్వహించినారు ఈ యొక్క హోమం ముఖ్య ఉద్దేశం సుఖ సంతోషాలతో ఉండాలని యువతకు ఉద్యోగ అవకాశాలు కలగాలని హోమము నిర్వహించినారు. ఈ యొక్క హోమం 20 జంటలు పాల్గొన్నారు. హోమంలో పాల్గొన్న వారిలో నార్లగిరి రమేష్,రాములు, సదానందం, నార్ల గిరి సంపత్,సమ్మయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు


## శ్వేతార్క గణపతిని దర్శించుకున్న స్థానిక ఎమ్మార్వో



కాజీపేట్ సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) కాజీపేట స్వయంభూ శ్రీ శ్వేతార్క మూల గణపతి స్వామి వారిని దర్శించుకున్న స్థానిక %వీ = ాా% బావ్ సింగ్ వీరిని దేవాలయ అర్చకులు ప్రధాన ఆలయం వద్ద స్వామివారి విశేష పూజను నిర్వహించి అనంతరం స్వామివారి శేష వస్త్రం మరియు స్వామివారి చిత్రపటాన్ని అందించి వేద ఆశీర్వచనాన్ని నిర్వహించడం జరిగింది

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

హాజరైన డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ ,మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి





బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడో వార్డు పాత చెంగిచెర్ల గ్రామంలో జై భారత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలకు బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్, మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జై భారత్ యూత్ సభ్యులు, కొత్త విక్రం గౌడ్, కొత్త శశాంక్ , నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నల డెవలపర్స్ ఎండి కి ఘనసన్మానం



కాజీపేట్ సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) వినాయకచవితి సందర్భంగా ప్రతీ ఏటా సుమారు పది కి పైగా వినాయకుడి విగ్రహాలు ఉచితంగా అందిస్తూ 500మంది మహిళలకు చీరలు, 200మంది యువకులకు టీషర్ట లు అందిస్తూ తన దాతృత్వం చూపిస్తున్న వడ్డేపల్లి శివారు 65వ డివిజన్ నిరూప్ నగర్ తండా కు చెందిన వెన్నల డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ఎండి రాజు నాయక్ దంపతులను మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ తమకు ఉన్నదాంట్లో కొంత పేదలకు సహాయం చేయాలన్న తమ పూర్వీకుల మాట ప్రకారం సేవాకార్యక్రమాలు చేస్తున్నని అన్నారు. గత పదేళ్లుగా ప్రతీ సంవత్సరం వినాయకచవితి సందర్భంగా నిమజ్జనం రోజు నిరూప్ నగర్ తండా మరియు చుట్టుపక్కల తండాలకు చెందిన సుమారు 500 మంది మహిళలకు చీరలు, 200మంది యువకులకు టీషర్ట్ లు అందజేస్తున్నని తెలిపారు. అంతేకాకుండా తన కుమారుడి జన్మదినం సందర్భంగా చుట్టుపక్కల తండాల్లో రక్తదానశిబిరం ఏర్పాటుచేసి రక్తదానం చేస్తామని, పేదలకు బట్టలు పంచుతామని, వేలమందికి అన్నదానం కూడా చేస్తామని అన్నారు. భవిష్యత్తులో ఇంకా అనేక సేవాకార్యక్రమాలు చేపడతామని, ఎవరైనా పేద విద్యార్థులు ఉంటే వారి చదువులకు తమవంతు సహాయ సహకారాలు కూడా అందజేస్తామని రాజు నాయక్ దంపతులు తెలియజేశారు. ఈ సందర్భంగా తండావాసులు రాజు నాయక్ దంపతులకు, కుమారునికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేలం పాటలో వినాయకుడి లడ్డు దక్కించుకున్న లగ్గాని కల్పన సోమేష్ దంపతులు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ వెస్ట్ కమలానగర్ నందు ప్రతిష్ఠించిన గణనాథుడు విశేష పూజలు అందుకున్నారు.ఈసందర్భంగా నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటాపోటీగా జరిగిన వేలంలో లగ్గాని కల్పన సోమేశ్ దంపతులు రూ.2 లక్షల 5 వేల కు దక్కించుకున్నారు.వీరికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతులు మీదిగా లడ్డుని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చిందం పాండు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఉపేందర్ చారి నారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, సోమేశ్, పురుషోత్తం రెడ్డి, సోమయ్య గౌడ్,మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ఆంజనేయులు, సామాల నరసింహ, కిరణ్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## వినాయక మండపాలను సందర్శించిన తుంగతుర్తి రవి..

### వినాయక నవరాత్రులు భక్తి, సాంప్రదాయం, సమైక్యతకు ప్రతీకలు...



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పీర్జాదిగూడలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గారు సందర్శించారు. ఈ సందర్శనలో, భక్తులతో కలిసి ఆయన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి ప్రియా కాలనీ లో ఉదయ్ రాజ్ గౌడ్ నిర్వహించిన అన్నప్రాసద కార్యక్రమం లో పాల్గొన్నారు.అనంతరం, వివిధ కాలనీలలో నిర్వాహకులు నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని,



స్వయంగా భక్తులకు వడ్డించి, వారి మధ్య సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక నవరాత్రులు భక్తి, సాంప్రదాయం, సమైక్యతకు ప్రతీకలని అన్నారు. ప్రజలంతా కలిసి ఒకటిగా ఉండాలని, సమాజం అభివృద్ధి పథంలో నడవాలనేదే ఈ ఉత్సవాల ఉద్దేశమని చెప్పారు. పీర్జాదిగూడలో జరుగుతున్న ఈ కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, స్థానికులకు అన్ని విధాలా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వినాయక మండపాల్లో ఉన్న స్వచ్ఛత, భక్తి శ్రద్ధలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ ఎస్ కే దుర్గ, 3 డివిజన్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, 11వ డివిజన్ ఇంచార్జ్ రంజిత్ రెడ్డి,12 వ డివిజన్ ఇంచార్జి నాదం గౌడ్,26వ డివిజన్ ఇంచార్జ్ సురేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వన్నాల శ్రీనివాస్ రెడ్డి,అమర్నాథ్,జలగం శరత్ గౌడ్, అంజమ్మ,శారదా గౌడ్,నందిత గౌడ్ మరియు స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను మరింత వైభవంగా జరిపారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు రేపటి నుండి ప్రారంభం - కొండల్ రెడ్డి

పోచారం సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయనీ, స్వచ్ఛత ప్రతిజ్ఞ ,మానవహారం కార్యక్రమాలు ఉంటాయని ప్రజలందరూ భాగస్వాములు కావాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి కోరారు. 17-09-2024 నుండి 02- 10-2024 నిర్వహించనుటువంటి స్వచ్ఛత హి సేవ - 2024 కార్యక్రమములో భాగంగా పోచారం మున్సిపాలిటీలో నిర్వహించవలసిన కార్యక్రమాలు స్వచ్ఛత ప్లెడ్జ్, డోర్ టూ డోర్ అవగాహన కార్యక్రమము, గ్రామ సభ మానవ హారం, సెల్ఫి పాయింట్, విద్యార్థులకు స్వచ్ఛ భారత్ పైన పోటీలు, స్వచ్ఛత రన్ శుభ్రం చేయవలసిన అటువంటి చెత్త వేసే ప్రదేశాలను గుర్తించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.



# గుంత మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ కాలనీ లో రోడ్డు కుంగి అకస్మాత్తుగా ఏర్పడిన భారీ గుంతను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ ,జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గారు మాట్లాడుతూ ఓపెన్ నాలలోని నీరు డ్రైనేజి మ్యాన్ హెూల్ లోకి చేరడంతో 5 మీటర్ల పొడవు, 2 మీటర్ల లోతులో రోడ్డు కుంగిపోవడంతో భారీ గుంత ఏర్పడినది అని , ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని,వాహన దారులకు, పాదచారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా గుంత వైపు వెళ్లకుండా గుంత చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని, బారికేడ్లు ఏర్పటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు రోడ్డు ను అందుబాటులో కి తీసుకురావాలని,రోడ్డు పై గుంత ఏర్పడగా వెంటనే రోడ్డు మరమత్తులు చేపట్టి,రోడ్డు పునరుద్ధరణ చర్యలు తీసుకొని, రోడ్డు పై వాహనాల రాకపోకలు సాఫీగా సాగేల చర్యలను తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలిపారు. మళ్ళీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం బ్రిజేష్ కుమార్, డిజిఎం వేంకటేశ్వర్లు , మేనేజర్ బిక్కు లాల్ , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కృష్ణ రావు, భవాని మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీ నూతన జిల్లా అధ్యక్షుడిగా కాసారపు ధర్మారెడ్డి




దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) జనగాం జిల్లాలోని విజయ డెయిరీ కార్యాలయంలో అన్ని మండలాలకు చెందిన విజయ డెయిరీ పాల ఉత్పత్తి దారుల అధ్యక్షులతో సమావేశం ఏర్పరచుకుని విజయ డెయిరీ పాల ఉత్పత్తి దారుల జిల్లా అధ్యక్షుడిగా దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన కాసారపు ధర్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న విజయ డెయిరీ పాల ఉత్పత్తి దారుల అధ్యక్షులు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాసారాపు ధర్మరెడ్డికి శాలువాతో సన్మానం చేసిన ఇనుముల నాగరాజు, ధరావత్ యాకన్న , బానోతు భాస్కర్, వెంకన్న ,మగ్య, తదితరులు, పాల్గొన్నారు

# హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

ఘట్కేసర్ సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని, శివ రెడ్డి గూడా శ్రీశ్రీశ్రీ గాండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ అన్నప్రసాద కార్యక్రమాన్ని తెరాల అనురాధ పాండు రంగం నిర్వహించారు. పాండు మాట్లాడుతూ తన కూతురు సాన్వి పేరు మీద అన్న ప్రసాదం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరల పుష్ప బిక్షపతి, మచ్చ రమ్య సదానందం, కటకం లతా మహేష్, శరత్, రామకృష్ణ, మిరియాల సతీష్, తదితరులు పాల్గొన్నారు



# నేతాజీ నగర్ గల్లీ క గణేష్ గణపతి లడ్డును సొంతం చేసుకున్న గుంటి యాదగిరి సాగర్



నమస్తే హైదరాబాద్,( శేరిలింగంపల్లి న్యూస్) శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నేతాజీ నగర్, గల్లీకా గణేష్ మహాగణపతి ప్రతిష్టించిన వినాయకుడి లడ్డును వేలం పాటను తొమ్మిదవరోజు ఆదివారం నాడు నిర్వహించారు.1,90,000 వెయ్యి రూపాయలకు గుంటి యాదగిరి సాగర్ కైవసం చేసుకున్నారు. గణేషుడి నవరాత్రి ఉత్సవాలలోభాగంగా తొమ్మిదిరోజులు భక్తి శ్రద్ధలతో భజనలతో నిత్యాన్నదానాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా పూజలందుకొన్న మహిమగల్గిన. వేలం పాటలో లడ్డు కైవసం చేసుకోవడానికి పలువురు పోటీ పడినప్పటికీ చివరికి గుంటి యాదగిరి సాగర్ కే ఆ ప్రతిష్టాత్మకమైన గణేషుడి మహాప్రసాదమైన "లడ్డు " దక్కింది. ఈ కార్యక్రమంలో వాసులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం లో అసువులు బాసిన వారి విగ్రహాలకు పూలమాల వేసి జోహార్లు అర్పించిన కమ్యూనిస్టు నాయకులు



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎందరూ మహనుభావులు అసువులు బాసినారు.ఆ అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యవర్గ స భ్యులు ఉప్పల ముత్యాలన్నారు. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండల కేంద్రంలోని కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం,కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డి,కామ్రేడ్ చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి వారికి జోహార్లు అర్పించినారు.నిజాం నిరంకుశ పాలన ఫ్యూడల్ వ్యవస్థకు,దోపిడీకి,వెట్టిచాకిరికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన అమరవీరుల అడుగుజాడల్లో ఆశయ సాధన కోసం నడవాలని నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలిపించిన మహావీరులు రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి మఖ్దూం మొహినుద్దీన్ పిలుపుని అందుకున్న గ్రామాలలో ప్రజలు కారంపొడి రోకలబండలతో నిజం ప్రభు,దొరల,భూస్వాముల, పెతందార్ల కబంధ హస్తాల్లో ఉన్న ఒక్కొక్క ఒక గ్రామాన్ని విముక్తి చేసుకుంటూ దాదాపు 3000 గ్రామాలను విముక్తి చేయబడ్డాయని,భూస్వాముల నుండి10 వేల ఎకరాల వరకు భూమిని పేద ప్రజలకు పంపిణీ చేశారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి మారుపాక వెంకటేశం,మండల సహకార్యదర్శి బత్తిని నరేష్, మండల కార్యవర్గ సభ్యులు సోలిపూర%శీ% లింగారెడ్డి,జల్ది రాములు,జక్క దయాకర్ రెడ్డి,లాల్ రెడ్డి,కసరబోయిన సత్తయ్య,సుంకరి రామచంద్ర ,మారూపక స్వామి,ఎండి నహీం,సిపిఐ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి మండల కౌన్సిల్ సభ్యులు కూరెళ్ల,మచ్చ గిరి మారుపాక మల్లేష్,అంభోజు రాములు, సుధ గాని పృధ్వి తాళ్లపల్లి నరసయ్య మరిపెల్లి రాములు ,భాషాబోయిన జన్నయ్య, చంద్రయ్య,సుధా గాని ఆగయ్య,గోపనమైన గోపాల్,బత్తిని లింగయ్య %దా=% చెంద్రమౌళి,%ఖ%. రామనర్సయ్య .యువజన నాయకులు భాష బోయిన నరేందర్, బుర్ర ప్రవీన్ త దితరులు

# నర్సింగ్ విద్యార్థి అనుమానాస్పద మృతి...





నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. చిన్న అంజయ్యనగర్‌లోని ఓ హెూటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన విద్యార్థిని (23). హైదరాబాద్‌లో గణేశ్ వేడుకలను చూసేందుకు రెండు రోజుల క్రితం ముగ్గురు స్నేహితులతో కలిసి ఆమె నగరానికి వచ్చారు. వీరిలో ఓ యువతి, మరో ఇద్దరు యువకులు ఉన్నారు. వీరంతా చిన్న అంజయ్యనగర్‌లోని హెూటల్‌లో దిగారు.ఆదివారం రాత్రి భోజనం ముగించుకుని స్నేహితులు బయటకు వెళ్లారు. తనకు తలనొప్పిగా ఉందని విద్యార్థిని వారి వెంట వెళ్లకుండా హెూటల్ గదిలోనే ఉండిపోయింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు స్నేహితులు తిరిగి వచ్చారు. గదికి లోపలి నుంచి గడియ వేసుకుని ఎంతకీ తీయలేదు. హెూటల్ సిబ్బందికి చెప్పడంతో వారు మాస్టర్ కీతో తలుపు తీశారు. విద్యార్థిని లోపల ఫ్యానుకు ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

# మృతుడు రవి కుటుంబానికి KHR ఫౌండేషన్ ఆర్థిక సహాయం

నమస్తే హైదరాబాద్ : మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బూడిద రవి అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి మృతి చెందగా విషయాన్ని తెలుసుకొని మృతుని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి %ఖ౧=% ఫౌండేషన్ ఫౌండర్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారం తో 5000/- రూపాయల ఆర్థిక సహాయం ను బాధిత కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న మండల బీఆరెస్ నాయకులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, కోరే భిక్షపతి,గడ్డం దశరథ ,సోలిపురం అరుణ, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, బీఆరెస్ నాయకులు %ఎం% అజీమ్, నాతి రాజు,సోలిపురం



శ్రీనివాస్ రెడ్డి,,కొల లక్ష్మయ్య, బోడిగె వెంకన్న,గుండెగాని సత్తయ్య, కొండపల్లి అబ్బసాయిలు,సామ శ్రీనివాస్ రెడ్డి,నాతి స్వామి, భిక్షపతి, గుండేగాని మల్లయ్య,బూడిద స్వామి, వెంకన్న, పంజాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గణేశుని మండపానికి భూమి పూజ చేసిన వాకిటి అనంతరెడ్డి



నమస్తే హైదరాబాద్ : మండల పరిధిలోని అరూరు గ్రామంలో గల పోతరాజు దేవస్థానం వద్ద గణేశుని మండపాన్ని సొంత నిధులతో డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో నెలకొల్పిన గణేశుని విగ్రహాల నిమజ్జన ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయలను విరాళంగా ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, నరసింహ, దామెర అంజయ్య, బుర్ర శ్రీశైలం, వేముల ఎట్టయ్య, శ్రీకర్, ఎర్ర సాయి, మాటూరి సాయి, ఎర్ర శ్రీను, బాసాని శ్రీనివాస్, మర్రి ముత్యాలు, మారగోని శ్రీను, మచ్చ గిరి, సంపత్, ఉదేష్, రేవంత్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌళి క వసతులకు చర్యలు తీసుకుంటాం,

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నమస్తే హైదరాబాద్ : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పరిధిలోని వెంకటాద్రి రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజలకు వట్టెం గ్రామం వద్ద నిర్మించిన ఆర్ అండ్ ఆర్ కాలనీని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇటీవలి కురిసిన భారీ వర్షాలకు మట్టి గుట్ట కూలడాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఆర్ అండ్ ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులతో అడిగి తెలుసుకున్నారు.కాలనీవాసులు ఇటీవల భారీ వర్షాల వల్ల గుట్ట నుండి జారిపడుతున్నమట్టి దిబ్బెల వల్ల ప్రాణహాని ఆస్తి నష్టం సంభవిస్తుందని, ఇతర పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు పరిష్కరించేందుకు అధికారులతో సమావేశం నిర్వహించి ఆర్ అండ్ ఆర్ కాలనీలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నిర్మాణాలు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దేవాలయం, ఫంక్షన్ హాల్ తదితర నిర్మాణాలను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుట్ట నుండి మట్టి దిబ్బెలు పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట బిజినపల్లి తాహసిల్దార్ రాములు తదితరులు ఉన్నారు.

# చైనా మీద పగబట్టిన ప్రకృతి..



నమస్తే హైదరాబాద్ : మన పొరుగు దృం చైనామీద ప్రకృతి పగబట్టినట్లు ఉంది. ఈ ఏడాదిలో అడుగు పెట్టింది మొదలు దాదాపు 16 తుఫాన్లు డ్రాగన్ కంట్రీలో బీభత్సం సృష్టించాయి. తాజాగా చైనాను మరో తుఫాన్ వణికిస్తోంది. దీనిని బెబింకా అనే పేరు పెట్టారు. ఈ బెబింకా తుపాను తమ దేశాన్ని సమీపిస్తున్న నేపథ్యంలో షాంఘైలో అలర్ట్ ప్రకటించారు. దేశంలోని అతిపెద్ద నగరమైన షాంఘైలో తుపాను ప్రభావాన్ని ఎదుర్కోవడానికి ఇప్పటికే సన్నాహాలు చేశారు. షాంఘై అధికారులు ఆదివారం అనేక విమానాశ్రయాలలో షెడ్యూల్ చేసిన వందలాది విమానాలను రద్దు చేశారు. మరోవైపు సోమవారం తెల్లవారుజామున బెబింకా తుపాను షాంఘై తీరాన్ని తాకింది. ఓ రేంజ్ లో విజృమ్భిస్తోంది. గత 75 ఏళ్ల కాలంలో ఆ దేశ ఆర్థిక నగరమైన షాంఘైను తాగిన తుఫాన్ ఇదేనని వాతావరణ శాఖా అధికారులు తెలిపారు.స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 8 గంటల తర్వాత షాంఘైలోని హాంగ్‌కియావో, పుడాంగ్ విమానాశ్రయాల నుండి షెడ్యూల్ చేసిన అన్ని విమానాలను రద్దు చేసినట్లు విమానాశ్రయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయంతో 600కు పైగా విమానాలు ప్రభావితం కానున్నాయి. షాంఘై అధికారులు కొన్ని వంతెనలపై, రహదారులపై వాహనాలు ప్రయాణించడం కూడా నిషేధించారు.బెబింకా తుఫాను షాంఘై తీరానికి 400 కిలోమీటర్ల దూరంలో గంటకు 151 కి.మీ. వేగంతో ముందుకు కదులుతూ ఈ రోజు (సోమవారం) నగరాన్ని తాకింది. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురు గాలులు మొత్తం నగరాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. చైనా వాతావరణ యంత్రాంగం ప్రకారం తుఫాను ప్రభావం కారణంగా ఈ ప్రాంతంలో వీచే గాలుల వేగం చాలా ఎక్కువగా ఉంటుందిగత 15 రోజుల్లో ఇది రెండో పెను తుపానుఅదే సమయంలో పరిపాలన అధికారులు కూడా ఈ భయంకరమైన తుఫాను ఎదుర్కోవడానికి ముందస్తు సన్నాహాలు చేసింది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. ప్రభుత్వ మీడియా వార్తల ప్రకారం తుఫాను దృష్ట్యా షాంఘై జిల్లా నుండి 9,318 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇంతలో సమీపంలోని ఝౌషాన్ నగరంలో హోటళ్లు, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లు, దుకాణాలు తెల్లవారుజాము నుంచి మూసివేశారు. తుపాను తీవ్రత దృష్ట్యా పలు ప్రాంతాల్లో ప్రజా రవాణా సేవలు కూడా నిలిచిపోయాయి. ఈ తుఫాన్ ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రభుత్వ మీడియా ప్రకారం, తుఫాను కారణంగా తూర్పు తీరం ఎక్కువగా ప్రభావం కానుంది.. కొన్ని ప్రాంతాల్లో 10 అంగుళాల (254 మిమీ) వరకు వర్షం కురిసే అవకాశం ఉంది. గత 15 రోజుల్లో చైనాలో ఇది రెండో పెను తుపాను.

# నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు,

- సెప్టెంబర్ 17 న కలెక్టరేట్లో ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమం.
- ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించిన జిల్లా కలెక్టర్,
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుప తలపెట్టిన కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. సోమవారం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, , జిల్లా అదనపు ఎస్పి రామేశ్వర్, ఆర్డీఓ సురేష్ బాబు,, తదితరులు ప్రజాపాలన దినోత్సవ తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, ఆహ్వానితులకు, సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉదయం 10.00 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించనున్న ఈ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి రామేశ్వర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీఓ సురేష్ బాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# అంగరంగ వైభవంగా ముదిరాజ్ యూత్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర

## యాదాద్రి/మోటకొండూరు/రాయల్ పోస్ట్ సెప్టెంబర్ 16




నమస్తే హైదరాబాద్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోనీ ముదిరాజ్ కాలనిలో ముదిరాజ్ యూత్ అధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన గణేశుడి నిమజ్జన శోభాయాత్ర ఆదివారం అంగరంగా వైభవంగా సాగింది.ముందుగా ముదిరాజు కులస్తులు అంత భక్తి శ్రద్ధలతో గణేషుడి చివరి పూజ నిర్వహించి గణేషుడిని అందరూ కలిసి భక్తి భజనలతో వాహనంలోకి ఎక్కించారు.అనంతరం డిజె పాటలతో గణేషుడి ముందు పలు భక్తి పాటలు,సంస్కృతిక ఆటలు పాటలతో శోభాయాత్ర మొదలైంది.శోభాయాత్రలో ముదిరాజు కులస్తులు పెద్దలు,చిన్నారులు, మహిళలు,యువతి యువకులు అంత పసుపు పచ్చ రంగు డ్రెస్ కోడ్ ,తలపాగా ధరించి శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శోభాయాత్రలో బాంబుల మోతలతో, డిజె లైటింగ్స్ తో,పేపర్ షాట్ల ప్రదర్శనతో కాలని రోడ్లన్నీ రంగులమయం అయ్యాయి, మహిళలా కోలాటాలు, యువకులు మాస్ స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి,అనంతరం నిర్వహించిన గణేషుడి లడ్డు వేలం పాట హెూరాహెూరీగా కొనసాగగా ముదిరాజు యూత్ గణేష్ కమిటి సభ్యుడు , ముదిరాజ్ యూత్ గ్రామ అధ్యక్షుడు రాజబోయిన రంజిత్ ముదిరాజ్ 36000/ ముప్పై ఆరు వేయిల రూపాయలకు లడ్డు దక్కించుకోగా శాలువా గుర్రాల గణేష్ ముదిరాజ్ తండ్రి వెంకన్న 3200/ ముప్పై రెండు వందలకు, దండ మంచాల సత్యానారయణ తండ్రి రాములు 1500/ లకు దక్కించుకున్నారు. ఈ సంధర్భంగా ముదిరాజ్ గణేష్ కమిటి సభ్యులు మాట్లాడుతూ ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలకు సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.అలాగే అన్నదాన కార్యక్రమం ,నిమజ్జన, శోభాయాత్ర విజయవంతం చేసిన ముదిరాజ్ కులస్తులకు,గ్రామ ప్రజలకు,ప్రత్యేక కృత్తతలు తెలిపారు,ప్రతి యేటా గణేష్ ఉత్సవాలు ముదిరాజ్ యూత్ కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తాం అని తెలిపారు.

# తెలంగాణలో తొలి కంటెయినర్ ప్రభుత్వ పాఠశాల..



నమస్తే హైదరాబాద్ : రాష్ట్రంలో తొలి కంటెయినర్ స్కూల్ అందుబాటులోకి రానుంది. తొలిసారిగా మలుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ స్కూల్‌ను కంటెయినర్‌లో ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి ఆనసూయ సీతక్క మంగళవారం నాడు ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని కాంతనపల్లి అటవీ ప్రాంతంలో బంగారుపల్లి ఆవాస గ్రామం ఉంది. ప్రస్తుతం గుడిసెలో నడుస్తున్న పాఠశాల శిధిలావస్తకు చేరుకుంది. అటవీ ప్రాంతం కావడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. దీంతో ఇక్కడ కంటెయినర్ పాఠశాల ఏర్పాటుకు మంత్రి సీతక్క శ్రీకారం చుట్టారు. ములుగు నియోజకవర్గంలోని తాడ్వాయ్ మండలంలో కంటెయినర్ ఆసుపత్రిని మంత్రి సీతక్క అందుబాటులోకి తేవడంతో స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. అదే కోవలో ఇప్పుడు కంటేయినర్ పాఠశాలను ప్రారంభిస్తున్నారు. ఈ కంటెయినర్ పాఠశాల 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది. ఇందులో ఇద్దరు టీచర్లు పనిచేస్తుండగా..వారితో పాటు విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చునే విధంగా కంటేయినర్ పాఠశాలను అందుబాటులోకి తెచ్చారు.స్థానిక ప్రజల అభివృద్ధి కోసం అటవీ నిబంధనలు సరళతరం చేయాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఏజేన్సీ ఆవాస గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు మౌళిక సదుపాయలను కల్పించేందుకు అనుగుణంగా అటవీ చట్టంలో మార్పులు చేయాలని కోరారు. తాగు నీటి కి అవసరమైన పైపులు, విద్యుత్ లైన్లు, రహదారులు, ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు అటవీ నిబంధనలు ఆటకంగా మారాయని పేర్కొన్నారు. మైనింగ్, ఇతర కార్యకలాపాల కోసం నిబంధనలను సరళతరం చేస్తున్న కేంద్రం%ా%ప్రజల అభివృద్ధి కోసం నిబంధనలను సడలించకపోవడం శోచనీయమన్నారు. అటవి ప్రాంతాల్లో ఉన్న ఎస్టీ ఆవాసాలకు తాగు నీటిని సరఫరా చేసేందుకు సోలార్ విద్యుత్ ను వినియోగించాల్సి వస్తుందన్నారు. కనీసం విద్యా, వైద్య సేవలు ఆదివాసీలకు అందేలా అటవీ చట్టంలో తగిన మార్పులు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసారు మంత్రి సీతక్క.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..